


# మన దునియా

Our News Our World

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

మన దునియా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి:03 సంచిక :214 ఎడిటర్ : ఆకుల సుధాకర్ 15 ఆదివారం ,ఫిబ్రవరి 2026 పేజీలు :08 వెల: రూ. 4/-


# పరమేశ్వరుని రూపాల్లో పరమార్థం



- నిశ్శబ్దమే నాదమై నినదించే వేళ. అంధకారంలో జ్ఞానదీపం వెలిగే సమయం. పరమేశ్వరుడు కరుణార్ద్రహృదయుడై భక్తులను అనుగ్రహించే తరుణం. అదే పరమ పవిత్ర మహా శివరాత్రి పర్వదినం. మనసా వాచా పరమేశ్వరుని స్మరిస్తూ.. జాగరణలో దైవసన్నిధిని అనుభూతి చెందడమే పండుగ పరమార్థం.


**- హోంఈనాడు హోం - పరమేశ్వరుని రూపాల్లో పరమార్థం**

**మన దునియా,హైదరాబాద్ ఫిబ్రవరి:15 మహాశివరాత్రి**

## పరమేశ్వరుని రూపాల్లో పరమార్థం

నిశ్శబ్దమే నాదమై నినదించే వేళ. అంధకారంలో జ్ఞానదీపం వెలిగే సమయం. పరమేశ్వరుడు కరుణార్ద్ర హృదయుడై భక్తులను అనుగ్రహించే తరుణం. అదే పరమ పవిత్ర మహా శివ రాత్రి పర్వదినం. మనసా వాచా పరమే శ్వరుని స్మరిస్తూ.. జాగరణలో దైవసన్నిధిని అనుభూతి చెందడమే పండుగ పరమార్థం. కాలానికి అతీతుడైన మహాశివుడికి నిత్యం అభిషేకాలు, పూజలు చేస్తుంటాం. ఆయన మన మనసులోని మాలిన్యాలను తొలగించి స్వచ్ఛతను, సంతోషాన్ని ప్రసాదిస్తాడు. ఆ స్వామికి 64 రూపాలు ఉన్నాయని శివపు రాణం పేర్కొంది. మహాశివరాత్రి సంద ర్భంగా పరమేశ్వరుడి ఆరు విశిష్ట రూపాలను స్మరించి తరిద్దాం. లింగోద్భవమూర్తి : 'లింగమధ్యే జగత్ సర్వం' అన్నారు. ఈ సృష్టిమొత్తం లింగరూ పంలోనే ఉందన్నది సారాంశం. ఆధిక్యత గురించి బ్రహ్మ దేవుడు, విష్ణుమూర్తిల మధ్య వివాదం తలెత్తింది. ఆ సంవాదాన్ని పరిష్కరిం చేందుకు పరమేశ్వరుడు అగ్ని లిం గరూపాన్ని ధరించాడు. ఆ రూపానికి ఆది, అంతం ఎక్కడో చూసిరమ్మన్నాడు శివుడు. పరీక్షలో నెగ్గలేకపోయిన బ్రహ్మ అబద్ధపు సాక్ష్యం చెప్పించారు. సాక్ష్యం చెప్పిన ఆవు, మొగలిపువ్వులను శపించాడు శివుడు. మనమెంతటి సమర్థులమైనా, అధికుల మైనా, వినయవిధేయలతో వ్యవహరిం చాలని, ధర్మానికి కట్టుబడి ఉండాలని హితవు పలికాడు. ఈ అపురూప ఘట్టం చోటుచేసుకున్న రోజును 'మహాశివరాత్రి' పర్వదినంగా వేడుక చేసుకుంటున్నాం. పూజలు, అభిషేకాలు చేస్తున్నాం. అలానే ప్రతినెలా కృష్ణపక్ష చతుర్దశి రోజును మాసశివరాత్రిగా పరమేశ్వరుని ఆరాధిస్తాం.


మిగతా 2లో...




# జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడులే

- ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకురావాలి
- చుంచు కుమార్ అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్

**మన దునియా హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రతినిధి):**

నిజం కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని అఖిల భారతీయ జర్నలిస్టుల రక్షణ దళం చైర్మన్ చుంచు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా సేకరణలో నిమగ్నమైన పత్రికా ప్రతినిధులపై జరుగుతున్న దౌర్జన్యాలు వ్యక్తిగత ఘటనలు కావని, అవి రాజ్యాంగ హక్కులపై ప్రత్యక్ష దాడులని ఆయన స్పష్టం చేశారు.



### సత్య స్వరాన్ని అణచలేరు

జర్నలిస్టులపై దాడులు కొనసాగితే ఇకపై మౌనం పాటించబోమని చుంచు కుమార్ హెచ్చరించారు. చట్టబద్ధమైన, ప్రజాస్వామ్యపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు నిజాన్ని తెలియజేయడం జర్నలిస్టుల కర్తవ్యమైతే, ఆ బాధ్యతను అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా పరిగణించాలన్నారు.
కలం కదిలితే అవినీతి బయటపడుతుంది, కలం నిలిస్తే అన్యాయం బలపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

### స్వేచ్ఛాయుత పత్రికా రంగం అవసరం

ప్రజలకు సమాచార హక్కు రాజ్యాంగబద్ధమైనదని గుర్తుచేసిన ఆయన, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛ లేకుండా ప్రజాస్వామ్యం సజీవంగా నిలవదని అన్నారు. కలాన్ని కట్టేయడం అంటే కర్తవ్యాన్ని కట్టేయడమేనని, స్వరాన్ని అణచివేయడం అంటే స్వేచ్ఛను హరించడమేనని స్పష్టం చేశారు.

### స్వాతంత్ర్య పోరాటంలో పత్రికల పాత్ర

భారత స్వాతంత్ర్య సమరంలో పత్రికల పాత్ర అపారమని ఆయన గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చాచా నెహ్రూ, లాలాజపతిరాయ్ వంటి మహనీయులు పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించారని తెలిపారు. స్వేచ్ఛా స్వరమే స్వాతంత్ర్యానికి మూలాధారం అని పేర్కొన్నారు.

### మళ్లీ దాడులు జరిగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమం చేపడతారని చుంచు కుమార్ హెచ్చరించారు. ఒకరిపై దాడి అంటే అందరిపై దాడిగా పరిగణిస్తామని తెలిపారు. ఐక్యతతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

### ప్రత్యేక రక్షణ చట్టాల డిమాండ్

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాలు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేగవంతమైన విచారణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే స్పష్టమైన విధానాలు తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య ఆరోగ్యానికి ప్రతికూల సూచనలు. భయభ్రాంతుల వాతావరణం ఏర్పడితే నిజాయితీగల వార్తా సేకరణ దెబ్బతింటుంది. మీడియా బలంగా ఉన్నప్పుడే పాలనలో పారదర్శకత, బాధ్యత, నైతికత నిలుస్తాయి. జర్నలిస్టుల భద్రత కేవలం వృత్తి పరిమితి కాదు, అది సమాజ శ్రేయస్సుతో ముడిపడిన సామూహిక బాధ్యత. జర్నలిస్టులపై దాడులను తక్షణమే నిలిపివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని చుంచు కుమార్ పిలుపునిచ్చారు. సత్యం నిలిస్తేనే న్యాయం నిలుస్తుందని, కలం కదిలితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన జర్నలిస్టుల ఐక్యతకు నాంది పలుకుతూ సమాజాన్ని అప్రమత్తం చేసే సందేశంగా మారింది.



# పరమేశ్వరుని రూపాల్లో పరమార్థం

మొదటిపేజీ తరువాయి

**నటరాజమూర్తి :**

సృష్టి, స్థితి, లయల విన్యాసాలను తెలియజేస్తుంది నటరాజ స్వరూపం. విశ్వానికి సంబంధించిన సకలం, సర్వం నటరాజ భంగిమలో దర్శనమిస్తాయి. నట రాజు వలయాకార అగ్ని మండలం జగత్తు నిరంతర గమనానికి సంకేతం. కాలం నిలవదు, మార్పు తథ్యమని చాటుతుంది. కుడిచేతిలోని డమరుకం శబ్దమే సృష్టికి మూలమని తెలియజేస్తుంది. ఎడమ చేతిలోని అగ్ని జ్వాల లయకు ప్రతీక. అభయ ముద్రలో ఉన్న కుడి కింది చేయి భక్తులకు భయం వీడమని భరోసా ఇస్తుంది. కాళ్ల వైపు చూపుతున్న ఎడమ కింది చేయి శరణు వేడితే- మోక్షం ప్రాప్తిస్తుందని సూచిస్తుంది. మరుగుజ్జు రూపాన్ని తొక్కిపెట్టిన కుడి పాదం అజ్ఞానాన్ని, అహంకారాన్ని తొలగిస్తున్నట్టుగానూ, పైకి లేచి ఉన్న ఎడమ పాదం విముక్తికి చిహ్నంగానూ దర్శనమిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. జీవితం ఒక నృత్యమని, అందులో లయ సాధించినప్పుడే మోక్షం పొందుతామని నటరాజ స్వరూపం ప్రబోధిస్తుంది.

**దక్షిణామూర్తి :**

సహజంగా మనలో ఉన్న పరిపూర్ణతను విద్య వ్యక్తపరుస్తుంది- అన్నారు స్వామి వివేకానంద. ఆ విద్యను అందించేది గురువు. శివుడు ఆదిగురువు. అపార ఆధ్యాత్మిక జ్ఞానసంపద ఉన్నప్పటికీ సమాధానం దొరకని అంశాలుంటాయి. అలా మహర్షులను సైతం తికమకపెట్టే ధర్మసందేహాలను దక్షిణామూర్తి నివృత్తి చేస్తాడు. ఊరికి ఉత్తరాన శ్మశానము ంటుంది. ఆ శ్మశానమే శివుడి ఆవాసం. స్వామి దక్షిణాభిముఖుడై ఉండటంవల్ల.. ఈ రూపానికి దక్షిణామూర్తి అనే పేరొచ్చిందని చెబుతారు. అంతకుమించిన ఆంతర్యమూ ఉంది. ఆయనను ఆరాధించేందుకు ఉత్తర దిక్కుకి తిరగాలి కదా! అంటే మనం చివరికి చేరుకునే స్థలం వైపు. అక్కడికి చేరుకునేలోపు ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి.. జ్ఞానం ఆర్జించేందుకు, చివరికి ముక్తిని పొందేట్లు చేయడానికి పరమశివుడు ఈ రూపం దాల్చాడు.

**భిక్షాటనమూర్తి:**

బ్రహ్మతలను ఖండించిన దోషం పోవడానికి భిక్షాటనమూర్తి రూపం ధరించాడు శివుడు. జడలుకట్టిన జుట్టుతో, ఒంటిమీద పులి చర్మాన్ని, మెడలో పాములను ధరించి, బ్రహ్మకపాలాన్నే భిక్షాపాత్రగా చేసు కుని.. ఇంటింటా భిక్ష కోరుతూ వీధుల్లో తిరుగుతాడు. తమను తాము గొప్పగా ఊహించుకుని అహంకరి ంచేవారు- పరమేశ్వరుడి నిరాడంబరత్వం చూసి పరివర్తన చెందడం తథ్యం. భిక్షాటనమూర్తి తన చివరి మజిలీగా వారణాసి చేరుకుంటాడు. రాజ్యం సుభిక్షంగా ఉందని విర్రవీగుతున్న కాశీరాజు- భిక్ష కోరుతూ తిరుగుతున్న శివుణ్ణి చూసి, తనకది అవమానమని ఆగ్రహించాడు. సాక్షాత్తూ అన్నపూర్ణాదేవి స్వామివారికి భిక్ష అందించడంతో పాటు రాజుకి జ్ఞానోదయం కలిగిస్తుంది. అహంకారం తలకెక్కితే.. ఇక ఎన్ని సంపదలున్నా.. అవన్నీ వ్యర్థమే నని ప్రబోధిస్తుంది భిక్షాటనమూర్తి స్వరూపం.

**కాలసంహారమూర్తి :**

ఎదుటివారు చెప్పింది అపార్థం చేసుకుంటే ఘోర ఫలితం ఉంటుందని తెలియచేసేందుకు ఈ రూపం దాల్చాడు శివుడు. సంతానం లేని మృకండ మహర్షి తపస్సు చేశాడు. శివుడు ప్రత్యక్షమై- 'వృద్ధాప్యం వరకూ జీవించే దుష్టపుత్రుడు కావాలా, పదహారేళ్లే జీవించినా తదుపరి చిరంజీవిగా మిగిలిపోయే కుమారుడు కావాలా?' అనడిగాడు. సజ్జనుడే కావాలన్నాడు మహర్షి. అలా జన్మించిన మార్కండేయుడు బాల్యం నుంచే సదా శివధ్యానంలో ఉండేవాడు. అతడు- తిరుక్కడైయూర్ క్షేత్రం చేరుకుని అమరత్వం కోసం శివుణ్ణి పూజించసాగాడు. బాలుడికి మరణసమయం సమీపించగా యమధర్మరాజు వచ్చాడు. శివసన్నిధిలో ఉన్న మార్కండేయుని పైకి యమపాశం విడువగా అది శివలింగాన్ని తాకింది. దాంతో శివుడు ప్రళయకాల రుద్రుడిగా ప్రత్యక్షమై యముణ్ణి సంహరించాడు. కానీ మార్కండేయుని కోరిక మేరకు తిరిగి బతికించాడు. తన కర్తవ్యంలో ఈ పొరపాటు ఎలా జరిగిందన్న సందేహాన్ని యముడు వ్యక్తం చేయగా.. తానిచ్చిన వరంలో మరణం ప్రస్తావనే లేదు, పదహారేళ్ల తర్వాత చిరంజీవిగా మిగిలిపోతాడని మాత్రమే చెప్పానని వరంలోని ధర్మ సూక్ష్మాన్ని వివరించాడు. మనం ధర్మమార్గాన్ని అనుసరించేందుకు శివతత్వాన్ని అర్థం చేసుకోవాలి. అందుకు మహాశివ రాత్రి రోజున చేసే జాగరణ సరైన సమయం. లింగరూపంలో ఉన్న శివుని అర్చిస్తూనే, ఆ స్వామి వివిధ రూపాల్లోని అర్థాన్ని, పరమార్థాన్ని గ్రహించాలి. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్న నానుడిని గుర్తుంచుకుంటే మనకు ఎవరి మీదా, ఎన్నడూ కోపతాపాలు రావు. జన్మను సార్థకం చేసుకోగలుగుతాం. అలా జీవనం ప్రశాంతంగా గడిచేందుకు ఆ పార్వతీపరమేశ్వరులను పూజిద్దాం.

**అర్ధనారీశ్వరమూర్తి**

**వాగర్థావివసంపృక్తౌ**
**వాగర్థప్రతిపత్తయే**
**జగతః పితరౌ వందే**
**పార్వతీపరమేశ్వరౌ**

మహాకవి కాళిదాసు అర్ధనారీశ్వరతత్వాన్ని వర్ణించిన వైనమిది. మాటను, అర్థాన్ని ఎలా వేరు చేయలేమో, అలా పార్వతీ పరమేశ్వరులను వేర్వేరుగా చూడలేమన్నది ఈ శ్లోక భావం. సృష్టిరహస్యాన్ని తెలియచెప్పడానికే పరమశివుడు ఈ రూపం దాల్చాడు. స్త్రీపురుష మేలుకలయికే సృష్టి అని, శివుడు పురుషతత్వానికి, పార్వతి స్త్రీ తత్వానికి సంకేతమని ఈ రూపం చాటుతుంది. భార్యాభర్తల బంధాన్ని అన్యోన్యంగా, ఆరోగ్యకరమైన రీతిలో గడపాలని ప్రబోధించడమే ఇందులోని సందేశం.

## ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

### రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి14(మన దునియా ):**

మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

## శైవక్షేత్రాలకు భక్తుల రాక


### శ్రీశైలంలో పెరిగిన రద్దీ

**విజయవాడ,ఫిబ్రవరి14(మన దునియా ):**

మహాశివరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్టాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. శైవ క్షేత్రాలకు భక్తులు చేరుకుంటున్నారు. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీస్ యంత్రాంగం, భక్తులను క్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీశైల మల్లికార్జున స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన 'పాగాలంకరణ' ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలని డీఐజీ ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందేలా చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నుంచి ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మచిలీపట్నం డిపో మేనేజర్ బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసిద్ధ క్షేత్రాలైన పెదకళ్లేపల్లికి 15 బస్సులు, ఐలూరుకు 10 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. భక్తులపై అదనపు భారం పడకుండా, స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను స్వయంగా పరిశీలించిన డిపో మేనేజర్.. ప్రయాణికుల భద్రత విషయంలో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. గ్యారేజీలో ఉన్న బస్సుల కండిషన్‌ను తనిఖీ చేశారు.

## ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో దివ్యాంగులకు ఎక్కువ నిధులు ప్రవేశపెట్టాలి : డాక్టర్ ఎన్ అశోక్

**మన దునియా ,ఫిబ్రవరి 14: రామన్నపేట,ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు దిక్కు తోచలేని పరిస్థితిలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని నిలబడి సమాజంలో నడవాలంటే ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు.వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వారికి ఎక్కువ నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అదేవిధంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టే బడ్జెట్లో,ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా ఈసారి అంతకు రెండింతలు బడ్జెట్ కేటాయించి అన్ని విధాలుగా దివ్యాంగులు ముందుకు పోవడానికి వారికి సహకారం అందించాలని, ఇప్పటికీ ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకోకుండా సమాజంలో గౌరవం లేకుండా చేస్తున్నందువల్ల సుప్రీంకోర్టు హైకోర్టులే వారి గురించి దశ నిర్దేశం చెప్పే స్థాయికి వచ్చినందువల్ల తక్షణమే ప్రభుత్వాలు వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి వారి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి వారిని ఒక స్థాయిలో ఉండేలా చేయాలని కోరారు. బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసి దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం చేయవలసి వస్తుందని.అన్ని శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు నింపకుండా నియమ నిబంధనలు పాటించకుండా ఇప్పటికే దివ్యాంగులను రోడ్డుపై పడేసిన ప్రభుత్వం వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు.

# జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడులే

**నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని**

**ప్రజలకు నిజాన్ని తెలియజేయడం జర్నలిస్టుల కర్తవ్యమైతే,**

**ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకురావాలి**

**ఆకుల సుధాకర్**

**అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్**

**తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి**




**మన దునియా,హైదరాబాద్:ఫిబ్రవరి 14 (ప్రతినిధి):**

నిజం కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని అఖిల భారతీయ జర్నలిస్టుల ప్రొటెక్షన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకుల సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా సేకరణలో నిమగ్నమైన పత్రికా ప్రతినిధులపై జరుగుతున్న దౌర్జన్యాలు వ్యక్తిగత ఘటనలు కావని, అవి రాజ్యాంగ హక్కులపై ప్రత్యక్ష దాడులని ఆయన స్పష్టం చేశారు.

**సత్య స్వరాన్ని అణచలేరు**

జర్నలిస్టులపై దాడులు కొనసాగితే ఇకపై మౌనం పాటించబోమని ఆకుల సుధాకర్ హెచ్చరించారు. చట్టబద్ధమైన, ప్రజాస్వామ్యపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు నిజాన్ని తెలియజేయడం జర్నలిస్టుల కర్తవ్యమైతే, ఆ బాధ్యతను అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా పరిగణించాలన్నారు.
కలం కదిలితే అవినీతి బయటపడుతుంది, కలం నిలిస్తే అన్యాయం బలపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

**స్వేచ్ఛాయుత పత్రికా రంగం అవసరం**

ప్రజలకు సమాచార హక్కు రాజ్యాంగబద్ధమైనదని గుర్తుచేసిన ఆయన, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛ లేకుండా ప్రజాస్వామ్యం సజీవంగా నిలవదని అన్నారు. కలాన్ని కట్టేయడం అంటే కర్తవ్యాన్ని కట్టేయడమేనని, స్వరాన్ని అణచివేయడం అంటే స్వేచ్ఛను హరించడమేనని స్పష్టం చేశారు.

**స్వాతంత్ర్య పోరాటంలో పత్రికల పాత్ర**

భారత స్వాతంత్ర్య సమరంలో పత్రికల పాత్ర అపారమని ఆయన గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చాచా నెహ్రూ, లాలాజపతిరాయ్ వంటి మహనీయులు పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించారని తెలిపారు. స్వేచ్ఛా స్వరమే స్వాతంత్ర్యానికి మూలాధారం అని పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు జరిగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమం చేపడతారని ఆకుల సుధాకర్ హెచ్చరించారు. ఒకరిపై దాడి అంటే అందరిపై దాడిగా పరిగణిస్తామని తెలిపారు. ఐక్యతతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

**ప్రత్యేక రక్షణ చట్టాల డిమాండ్**

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాలు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేగవంతమైన విచారణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే స్పష్టమైన విధానాలు తీసుకురావాలని సూచించారు.
జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య ఆరోగ్యానికి ప్రతికూల సూచనలు. భయభ్రాంతుల వాతావరణం ఏర్పడితే నిజాయితీగల వార్తా సేకరణ దెబ్బతింటుంది. మీడియా బలంగా ఉన్నప్పుడే పాలనలో పారదర్శకత, బాధ్యత, నైతికత నిలుస్తాయి. జర్నలిస్టుల భద్రత కేవలం వృత్తి పరిమితి కాదు, అది సమాజ శ్రేయస్సుతో ముడిపడిన సామూహిక బాధ్యత.
జర్నలిస్టులపై దాడులను తక్షణమే నిలిపివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని ఆకుల సుధాకర్ అఖిల భారతీయ జర్నలిస్టుల ప్రొటెక్షన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి పిలుపునిచ్చారు. సత్యం నిలిస్తేనే న్యాయం నిలుస్తుందని, కలం కదిలితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు.
ఈ ప్రకటన జర్నలిస్టుల ఐక్యతకు నాంది పలుకుతూ సమాజాన్ని అప్రమత్తం చేసే సందేశంగా మారింది.

మన దునియా

# సంపాదకీయం

## తొలిదశ నపార్లమెంట్ పమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనైతిక రాజకీయాలపై ప్రజలు పోరాడాలి

### ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు

**మన దునియా ఫిబ్రవరి 14 శేరి లింగంపల్లి ప్రతినిధి**





ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 4వ వర్ధంతి సందర్భంగా రాజకీయాలు ప్రజల- కర్తవ్యం అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మియాపూర్ లో నిర్వహించిన కార్యక్రమాలలో ముందుగా మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద తాండ్ర కుమార్ భారీ స్తూపం వద్ద నివాళులర్పించి ర్యాలీగా వచ్చి ముజాఫర్ అహ్మద్ నగర్ గల ఆఫీస్ వద్ద సభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ తాండ్ర కుమార్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీల అనైతిక రాజకీయాల పై ప్రజలు పోరాడాలని,ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడోసారి అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తమ తప్పుడు విధానాలను కప్పించుకోవడానికి సామ్రాజ్యవాది ట్రంపు ఆంక్షలకు తలోగ్గి మన దేశాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. తన మనువాద పాలనలో స్త్రీలను,గిరిజనులను, దళితులను అలాగే మైనార్టీ మతాలను అనిచివేసే దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందని అన్నారు. అలాగే బిజెపి యొక్క అనైతిక రాజకియాలకు స్వతంత్ర సంస్థలైన ఎలక్షన్ కమిషన్, సిబిఐ ఈడి చివరికి న్యాయవ్యవస్థ కూడా వారి పాలనకు తలోగ్గి ఉండే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భారతదేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నమవుతున్న బిజెపి యొక్క అనైతిక రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని అన్నారు. అలాంటి నైతిక రాజకీయాలకు వ్యతిరేకంగా అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ పాలక దోపిడి వర్గ పార్టీలతో పోరాటాలు నిర్వహించారని అలాగే కూడు గూడు విద్య వైద్యం ప్రజలకు అందాలని చివరి వరకు తాండ్ర కుమార్ ప్రజా చైతన్య పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ ఆశయాలకు అనుకూలంగా ఈ దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఐక్యత సామాజిక న్యాయ చైతన్యాన్ని ప్రజల్లో తీసుకెళుతున్నామని ఆ దిశగా కామ్రేడ్ తాండ్ర కుమార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలు కలిసి వచ్చి పాలకవర్గాల ప్రజావ్యతిరేక విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. తాండ్ర కుమార్ స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలి ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..తాండ్ర కుమార్ పోరాట స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఆయా దోపిడి వర్గ అవకాశవాద రాజకీయ పార్టీ లు ప్రజలకు అనేక వాగ్దానాలు చెప్పి స్వచ్ఛమైన రాజకీయ విలువలను కలుషితం చేస్తున్నారని దానివలన ప్రజలు అనేక ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలను ఇప్పటికే ఎదుర్కొంటున్నారని చివరికి ఈ తరంలో రాజకీయాలు అంటేనే విలువ లేని పరిస్థితికి దిగజార్చారని అన్నారు. ఓ పక్క వారు ఎన్నికల్లో ఇస్తున్న వాగ్దానాలకు గెలిచినంక ప్రజలకు చేస్తున్న సేవ అభివృద్ధి కార్యక్రమాలలో పొంతలేని విధంగా ఉన్నారని ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలించే పాలక దోపిడి వర్గగా పార్టీలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశాన్ని రాష్ట్రాన్ని ప్రజల ఆర్థిక రాజకీయ విలువలను అంటగట్టారని అన్నారు. అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ గారు జరిపిన భూ పోరాటం ఆర్థిక సామాజిక పోరాటాల వలన ఎంతోమందికి నిలువ నీడ దక్కిం దని ప్రభుత్వ భూములు రక్షించబడ్డాయని వాటికి చట్టబద్ధత చేయబడాలని అనేక పోరాటాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ చేపట్టిన అలుపెరగని పోరాటాలకు రాజకీయ విలువలను కొంచమైన కాపాడబడ్డాయని ఆ కర్తవ్యం ఇప్పుడు ప్రజల మీద ఉందని విలువలు లేని రాజకీయాల శుద్ధి చేయవలసిన తక్షణ కర్తవ్యం ప్రజల మీద ఉందని ఆ ప్రజాచైతన్యమే కామ్రేడ్ తాండ్ర కుమార్ కి నివాళులర్పించడమే నని అన్నారు. ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన యం సి పి ఐ (యు)కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి తుకారం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, పుష్ప, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, యల్ రాజు,సభ్యులు యం యాదగిరి,కన్నా శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మణ్ రంగా స్వామి,శ్యామ్ సుందర్, విమల, శేరిలింగంపల్లి వామపక్ష నాయకులు, సిపిఎం, కె క్రిష్ణ, సిపిఐ చందు యాదవ్, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు శివాని, జి లలిత, ఎం డి సుల్తానా బేగం, దొడ్డిరేణుక గూడ లావణ్య, బి అరుణ, డి నర్సింహా,వి అనిత, నాగభూషణం, యం రాణి, శ్రీనివాస్ భూసాని రవి .యం వై కుమార్ .. తదితరులు పాల్గొని ప్రసంగించి ఘనంగా నివాళులర్పించారు.

# తప్పుడు కేసుల గతిశీలతపై జాతీయ సదస్సు

### వేదిక కానున్న గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పత్ర సమర్పణకు ఆహ్వానం


**మన దునియా ఫిబ్రవరి 14పటాన్ చేరు ప్రతినిధి**




హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ-కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ 'తప్పుడు కేసుల గతిశీలత (డైనమిక్స్)' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సమావేశాన్ని ఈ ఏడాది ఆగస్టు 21-22 తేదీలలో నిర్వహించనున్నట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు ఈ సమావేశంలో పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, విధాన నిర్ణేతలు, పౌర సమాజ నిపుణులు కలిసి 'తప్పుడు కేసులు' అని పిలువబడే ఆరోపణల యొక్క చర్చ, చరిత్ర, అనుభవాలు, సామాజిక ప్రభావాన్ని పరిశీలించనున్నారు. ప్రత్యేకించి లింగం, చట్ట అమలు పద్ధతులు, ప్రజా అవగాహనలపై దృష్టి సారించనున్నట్లు వివరించారు ఈ కార్యక్రమం చట్ట దుర్వినియోగం కథనం, న్యాయ వ్యవస్థలపై దాని ప్రభావాలు, దాని విస్తృత సామాజిక పరిణామాలపై ఆధారాల సహిత సంభాషణను పెంపొందించడం, ఇతర అధికార పరిధి నుంచి తులనాత్మక అంతర్దృష్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు ఈ సమావేశంలో ఔత్సాహికులు పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని తెలియజేశారు. అమూర్త పత్రాలను (సారాంశాలను) ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని, ఎంపిక చేసిన వాటిని మార్చి 5 నుంచి 14వ తేదీల మధ్య ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించాలని, వాటిపై తుది అంగీకారాన్ని మార్చి 20 లోగా తెలియజేస్తామన్నారు. ముసాయిదా (డ్రాఫ్ట్) పత్రాలను మే 15 లోగా సమర్పిస్తే, వాటిపై అభిప్రాయాన్ని జూన్ 15 లోగా తెలియజేస్తామని, సవరించిన తుది పత్రాలను ఆగస్టు 1 లోగా సమర్పించాలని స్పష్టీకరించారు ఈ సదస్సు హైదరాబాదులోని కౌటిల్య ప్రాంగణంలో జరుగుతుందన్నారు. భారతదేశం నుంచి పత్ర సమర్పణ చేసేవారు వ్యక్తిగతంగా పాల్గొనవచ్చని, అంతర్జాతీయ స్కాలర్లకు పరిమిత ఆన్ లైన్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు పరిశోధనా పత్రాలను conference@kspp.edu.in కు పంపవచ్చని, అదే మెయిలు ద్వారా ఇతర వివరాలు కూడా తెలుసుకోవచ్చని సూచించారు.

# దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాంరెడ్డి నియామకం

**మన దునియా ఫిబ్రవరి 14 శేరి లింగంపల్లి ప్రతినిధి**



భారతదేశంలో ప్రముఖ ప్రజాస్వామ్య రైతు సంస్థగా పేరొందిన భారతీయ కిసాన్ సంగతన్ (బీకేఎస్) దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డి ని నియమించింది. రైతుల సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలు బలోపేతం దిశగా ఈ నియామకం కీలకంగా భావిస్తున్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో వ్యవసాయ నూతన సాంకేతికత, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల లబ్ధి రైతులకు చేరేలా సమన్వయం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట బీమా పథకాలు సమర్థంగా అమలు చేయడం, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఏంఎస్ పి) హామీ ఇవ్వడం, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, అప్పుల బారిన పడిన రైతులకు ఉపశమనం కల్పించడం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దేశానికి వెన్నెముక మాత్రమే కాక జీవనాడి అని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ సమాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి రైతు వరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

# ఆ నమ్మకంతోనే బతుకుతున్నా: డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు

డీకే శివకుమార్ సీఎం కావాలని ఆయన మద్దతుదారుల ఆకాంక్ష

కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని డీకే వ్యాఖ్య

అధికార మార్పిడిపై హైకమాండ్ పిలుపు గురించి తనకు తెలియదన్న డీకే

పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ

**మన దునియా,కర్ణాటక:ఫిబ్రవరి 14**

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ నమ్మకంతోనే జీవిస్తున్నానని, కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పకుండా వస్తుందని అన్నారు. “శ్రమ ఎక్కడ ఉంటుందో, అక్కడ ప్రతి ఫలం ఉంటుంది. భక్తి ఎక్కడ ఉంటుందో, అక్కడ భగవంతుడు ఉంటాడు,“ అని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో, ఆ తర్వాత టిప్టూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఢిల్లీ పర్యటన తర్వాత మీలో విశ్వాసం పెరిగిందా అని ప్రశ్నించగా, పై వ్యాఖ్యలనే పునరుద్ఘాటించారు. అధికార మార్పిడిపై చర్చించేందుకు ఫిబ్రవరి 17న మిమ్మల్ని, సీఎం సిద్ధరామయ్యను హైకమాండ్ ఢిల్లీకి పిలిచిందనే వార్తలపై స్పందిస్తూ.. “ఆ విషయం నాకు తెలియదు. కాలమే సమాధానం చెబుతుంది,“ అని అన్నారు. ఇదే అంశంపై హోంమంత్రి పరమేశ్వర అధిష్ఠానాన్ని వివరణ కోరతానన్న దానిపై “ఆయనకు మంచి జరగాలి“ అని బదులిచ్చారు.కొందరు



ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనకు వెళ్తున్నారనే దానిపై నివేదిక కోరారా అని అడగ్గా, తాను ఎలాంటి నివేదిక కోరలేదని, ఆ సమాచారం తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదని స్పష్టం చేశారు. “నేను పార్టీకి క్రమశిక్షణ గల సైనికుడిని. పార్టీ ఏది చెబితే దానికి కట్టుబడి ఉంటాను. మిగతా ఏ విషయాల్లోనూ జోక్యం చేసుకోను. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలు లేవనెత్తితే, వాటిని హైకమాండ్ నాయకులు, ముఖ్యమంత్రి చూసుకుంటారు,“ అని వివరించారు.ఇదిలా ఉండగా, డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలనేది తమ ఆకాంక్ష అని, రాష్ట్ర ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇదే కోరుకుంటున్నారని ఆయన మద్దతుదారు, ఎమ్మెల్సీ చెన్నరాజ్ హట్టిహోళి పేర్కొనడం గమనార్హం.

# మల్లూరు మైసమ్మ సెంటర్లో అగ్నిప్రమాదం

**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 14**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామం మైసమ్మ సెంటర్ పరిధిలో ఉన్న డబ్బా కొట్టు సుమారు 10 గంటల సమయాన అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా డబ్బా కొట్టు పాక దగ్దమైపోయాయి అందులో ఉన్న సమానండ్లు సుమారు గా 5 లక్షల విలువ గల సమండ్లు ఉన్నవి హఠాత్తున ఆక్కడ ఉన్న స్థానికులు చూసి మంటలు ఆర్పేశారు అప్పటి వరకే పూర్తిగా కాలి బూడిద అయింది తరువాత ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. అది చూసి యజమాని అబ్బు పద్మ వెంకన్న కుప్పకూలి బోరున విలపించారు మాకు వేరే ఆధారం లేదు ఇదే బ్రతుకుదెరువు అంటూ వయసు మీద పడడంతో డబ్బా కొట్టు పెట్టుకొని బ్రతుకుతున్నాం అని వాపోయారు దరిదాపు లక్షన్నర నష్టం జరిగింది అని అన్నారు మా జీవనాధారానికి ఆధారమైన ఆదేరువు కాలి బూడిద ఆయి పోయింది ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలని వేడుకున్నారు.




# బోడ ముత్తయ్య గౌరమ్మ జ్ఞాపకార్థం తిమ్మంపేటలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు

## మనుమల్లు బోడ శివయ్య సందీప్

**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 14**

బోడ ముత్తయ్య గౌరమ్మ పవిత్ర జ్ఞాపకార్థం తిమ్మంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వారి మనుమలు బోడ శివయ్య సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు ఈ సందర్భంగా గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు క్రీడలు శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని యువత మంచి మార్గంలో నడవడానికి తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య మండల నాయకులు మైప లాలయ్య చిన్నపెల్లి నరసింహారావు బసారికారి నాగార్జున్ దుర్గం శివప్రసాద్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో క్రీడాకారులకు గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు టోర్నమెంట్‌లో విజేత జట్టుకు 5,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు 1,000 నగదు బహుమతి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుకు 500 నగదు బహుమతి అందజేస్తారు బోడ ముత్తయ్య గౌరమ్మ మనుమలు బోడ శివయ్య సందీప్ స్వయంగా బహుమతులు ప్రదానం చేసి క్రీడాకారులను అభినందించారు



# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**మన దునియా,అస్సాం:ఫిబ్రవరి 14**

దేశంలోనే మొట్టమొదటి రోడ్డు-రైలు హైబ్రిడ్ అండర్‌వాటర్ టన్నెల్ నిర్మిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రూ. 18, 600 కోట్లతో వస్తున్న ఈ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ అప్రూవ్ చేసింది. అస్సాంలోని బ్రహ్మపుత్ర నది అడుగున ఆధునిక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయాలనే ప్రతిష్ఠాత్మక ప్రణాళికకు ఈ ప్రాజెక్టుతో బీజం పడింది. నది కిందుగా రోడ్డు-రైలు మార్గాలను కలిపే దేశపు తొలి అండర్‌వాటర్ సొరంగం నిర్మించేందుకు అనుమతి లభించింది. ఈ ప్రాజెక్ట్‌ను అత్యాధునిక ట్విన్ ట్యూబ్ టన్నెల్ బోరింగ్ మెషిన్ సాంకేతికతతో నిర్మించనున్నారు. ఇందులో ఒక ట్యూబ్ పూర్తిగా రైల్వే రవాణాకు, మరో ట్యూబ్ రహదారి ప్రయాణానికి కేటాయించనున్నారు. ఈ సొరంగం మొత్తం పొడవు సుమారు 33.7 కిలోమీటర్లుగా ఉండనుంది. అస్సాంలో రవాణా కనెక్టివిటీని పూర్తిగా మార్చే సామర్థ్యం ఈ ప్రాజెక్ట్‌కు ఉందని కేంద్రం భావిస్తోంది.

**ట్విన్-ట్యూబ్ రోడ్డు-రైలు టన్నెల్‌కు రూ.18,662 కోట్లకు పైగా నిధులు.**

ముఖ్యంగా నది కారణంగా ఎదురయ్యే ప్రయాణ ఆలస్యం, వాతావరణ ప్రభావాల సమస్యలను ఈ సొరంగం ద్వారా గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అస్సాంలో బ్రహ్మపుత్ర నది కిందుగా దేశంలోనే తొలిసారిగా నిర్మించబోయే అండర్‌వాటర్ ట్విన్-ట్యూబ్ రోడ్డు-రైలు టన్నెల్‌కు రూ.18,662 కోట్లకు పైగా నిధులను కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం లభించడం రాజకీయంగా.. అభివృద్ధి పరంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇది టెక్నాలజీ పరంగా భారత్‌లోనే ఒక మైలురాయిగా నిలవనుంది. ట్విన్-ట్యూబ్ టన్నెల్ బోరింగ్ మెషిన్ సాంకేతికతతో ఈ సొరంగం నిర్మించబడుతుంది. ఇందులో ఒక ట్యూబ్ రోడ్డు వాహనాల రాకపోకలకు, మరో ట్యూబ్ రైల్వే రవాణాకు ఉపయోగపడుతుంది. మొత్తం ప్రాజెక్ట్ పొడవు సుమారు 33.7 కిలోమీటర్లు కాగా, అందులో 15.79 కిలోమీటర్లు నేరుగా బ్రహ్మపుత్ర నది అడుగున నిర్మించే అండర్‌వాటర్ టన్నెల్ భాగం. మిగిలిన భాగం ఆధునిక కట్ అండ్ కవర్ పద్ధతిలో నిర్మించనున్నారు.

**ఉత్తర పూర్వ భారత ప్రాంత**




**అభివృద్ధికి పెద్ద ఊతం**

ఈ మహత్తర సొరంగం అస్సాంలోని గోహ్‌పూర్ ప్రాంతాన్ని నూమాలిగఢ్‌తో నేరుగా అనుసంధానం చేస్తుంది. ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణించాలంటే సుమారు 240 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది, దీనికి ఆరు గంటల వరకు సమయం పడుతుంది. అయితే ఈ టన్నెల్ పూర్తయిన తర్వాత అదే ప్రయాణం కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణ దూరం కూడా కేవలం 34 కిలోమీటర్లకు తగ్గనుంది. ఇది ప్రజలకు మాత్రమే కాకుండా వ్యాపారాలు, సరుకు రవాణాకు కూడా గణనీయమైన లాభాన్ని ఇస్తుంది. ఆర్థికంగా చూస్తే.. ఈ ప్రాజెక్ట్ ఉత్తర పూర్వ భారత ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతం ఇవ్వనుంది. కనెక్టివిటీ మెరుగుపడటంతో పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాలు వేగంగా విస్తరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక సరుకులు తక్కువ సమయంలో మార్కెట్లకు చేరుకోవడం వల్ల ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. భద్రతా పరంగా కూడా ఈ టన్నెల్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

# హైదరాబాద్ కూకట్‌పల్లిలో స్పా పై పోలీసుల దాడి 45 మంది అదుపులో

**మన దునియా హైదరాబాద్ కూకట్‌పల్లి:ఫిబ్రవరి14**

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఉన్న ఆసనా వెల్నెస్ స్పా పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. స్పా పేరుతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో ప్రత్యేక బృందం ఈ దాడి చేపట్టింది.దాడిలో 30 మంది యువకులు, 15 మంది యువతులుతో పాటు స్పా నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థలంలో అనుమానాస్పద పరిస్థితులు గమనించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సంబంధిత పత్రాలు, రికార్డులు, సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పోలీసుల ప్రకారం, స్పా పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మరిన్ని వివరాలు అధికారిక ప్రకటనలో వెల్లడించే అవకాశం ఉంది.గమనిక: ఈ కేసులో అదుపులోకి తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలను పోలీసులు వెల్లడించలేదు. విచారణ పూర్తయ్యే వరకు అధికారిక సమాచారం కోసం వేచి చూడాలని సూచించారు.



# తెలంగాణ రైతులకు తీపి కబురు - ఖాతాల్లో రైతుభరోసా నగదు పడేది ఇప్పుడంటే

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి14**

తెలంగాణలోని అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. యాసంగి సీజన్ పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను ఫిబ్రవరి 17 లేదా 18వ తేదీ నుండి రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు రంగం సిద్ధం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల కోడ్ ఫిబ్రవరి 16తో ముగియనుండటంతో.. మరుసటి రోజు నుండే ఈ పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం సుమారు రూ. 9,000 కోట్ల నిధులను ఇప్పటికే సమకూర్చుకుంది. ఇందుకు అవసరమైన నిధుల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్వారా బహిరంగ మార్కెట్ నుండి రుణాన్ని సేకరించింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సమయంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు.. ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే ఈ నిధులను విడుదల చేసేందుకు అధికారులు తుది కసరత్తు పూర్తి చేశారు.

గత వానాకాలం సీజన్లో రైతు భరోసా అందుకున్న సుమారు 69.40 లక్షల మంది రైతులకు ఈసారి కూడా ఎకరానికి రూ. 6,000 చొప్పున సాయం అందనుంది. పారదర్శకతను పెంచేందుకు కేవలం సాగులో ఉన్న భూములకు మాత్రమే సాయం అందించేలా ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా శాటిలైట్ సర్వే నిర్వహించింది. రియల్ ఎస్టేట్ వెంచర్లు, గుట్టలు , సాగుకు పనికిరాని భూములను ఈ జాబితా నుండి తొలగించినట్లు సమాచారం.కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు తమ పేర్ల నమోదు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో.. ప్రస్తుతానికి పాత జాబితా ప్రకారమే నిధులు జమ చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. నిధులు విడుదలైన మొదటి రోజు తక్కువ విస్తీర్ణం ఉన్న రైతుల నుండి ప్రారంభించి.. విడతల వారీగా వారం రోజుల్లో రైతులందరికీ ఈ నగదు బదిలీ ప్రక్రియ పూర్తి కానుంది. యాసంగి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో ఈ నిధులు అందనుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలం




గాణలో మండల , జిల్లా పరిషత్ ఎన్నికల షెడ్యూల్ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకోవడం.. ఫిబ్రవరి 16న మేయర్ ,చైర్మన్ల ఎన్నిక పూర్తి కానుండటంతో.. వెంటనే పరిషత్ ఎన్నికలను నిర్వహించాలని అనుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు ముగిసినందున.. ఇకమిగిలింది..పరిషత్ ఎన్నికలే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతు భరోసా పంపిణీ తర్వాతే ఈ ఎన్నికల నగారా మోగించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఈ నెల చివరలో లేదా మార్చి మొదటి వారంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పూర్తి షెడ్యూల్ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# ముదిరాజ్ ఓటు బ్యాంక్‌కు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. జి విజయ్ కుమార్

షాద్‌నగర్‌లో ముదిరాజులకు సముచిత ప్రతినిధిత్వం కల్పించాలి

భారీ మెజార్టీతో గెలిచిన అందేమోహన్‌కు చైర్మన్ పదవి కట్టబెట్టాలి

**మన దునియా,షాద్‌నగర్:ఫిబ్రవరి 14**



షాద్‌నగర్ మున్సిపాలిటీలో ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం కల్పించాలని విజయ్ కుమార్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి అందేమోహన్‌కు చైర్మన్ పీఠం కట్టబెట్టాలని స్థానిక నాయకులు, ప్రజలు, సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ..పట్టణ కేంద్రంలో అత్యధిక ఓటు అత్యధిక మెజార్టీతో 767 గెలుపొందిన అందేమోహన్ ముదిరాజ్ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం న్యాయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో పదివేలకుపైగా ఓటు బ్యాంకు కలిగిన ముదిరాజ్ సమాజానికి తగిన గౌరవం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో గెలిపించిన అభ్యర్థికి బాధ్యతలు అప్పగించకపోతే అది సామాజిక న్యాయానికి విరుద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణం జోక్యం చేసుకుని ముదిరాజ్ వర్గానికి పదవి ఇవ్వాలి

# ఎంజీఎం హాస్పిటల్లో దారుణం

మృతదేహాన్ని చేతులపై మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు

స్ట్రెచర్ కూడా ఇవ్వలేని సంఘటన..

ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు

**మన దునియా వరంగల్.ఫిబ్రవరి14**



పేదల ఆసరాగా భావించే వరంగల్ నగరంలోని మహాత్మా గాంధీ మెడికల్ హాస్పిటల్ (ఎంజీఎం)లో మానవత్వం మరిచిన ఘటన వెలుగుచూసింది. నిన్న సాయంత్రం మృతి చెందిన రోగి మృతదేహాన్ని బయటకు తరలించేందుకు ఆస్పత్రి సిబ్బంది సహకరించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. కనీసం స్ట్రెచర్ కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో చేసేదేమీ లేక, కన్నీళ్లు మున్నీరుగా కుటుంబ సభ్యులే మృతదేహాన్ని చేతుల మీదుగా మోసుకుంటూ అంబులెన్స్ వరకు తీసుకెళ్లాల్సి వచ్చింది. ఈ దృశ్యం అక్కడున్న వారిని కలచివేసింది. పేదల కోసం ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయనే నమ్మకానికి ఈ ఘటన గట్టి దెబ్బ తగిలిందని స్థానికులు మండిపడుతున్నారు."పేదల కోసం అన్ని సదుపాయాలు ఉన్నాయని చెబుతారు... కానీ అవసరమైన సమయంలో కనీస మానవత్వం కూడా కనిపించడంలేదు" అంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల పాలన ప్రజల కోసమేనని చెప్పుకుంటూ వచ్చే ప్రభుత్వాలు, వ్యవస్థలు సాధారణ ప్రజలకు మాత్రం పూర్తి స్థాయి సదుపాయాలు అందించడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.చదువుకున్న అధికారులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే ఇలాంటి ఘటనలు చోటుచేసుకునేవి కావని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ నాయకులకు అయ్యే ఖర్చులు పెరుగుతున్నా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం సమాజం ఎటు దిశగా వెళ్తుందనే ప్రశ్నలను రేకెత్తిస్తోంది.ఈ ఘటనపై వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పేదల ఆసుపత్రిలో స్ట్రెచర్ కూడా దొరకకపోతే.. ప్రజలు నమ్మకం పెట్టుకోవాల్సింది ఎవరిపై...?

# అల్విన్ కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**మన దునియా ఫిబ్రవరి 14 శేరి లింగంపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో ఈ విజయంతో అందరికి తెలిసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని అన్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ, అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషిచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, నవాజ్, లింగం, సుధాకర్, నాగరాజు, మహేష్, ఖలీమ్, సుధాకర్, రవీందర్, హనుమంతు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా మహాశివరాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 14**

ములుగు జిల్లా మంగపేట మండలంలో శివరాత్రి పర్వదిని మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు ఈసవజుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలను మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగపేట మండల కేంద్రంలో శివాలయంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం విధించబడుతుంది ప్రత్యేక కార్యక్రమం తేదీ 15 2 2020 రోజున మంగపేట మండల కేంద్రంలోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుగును మహాశివరాత్రి పర్వదినాన్ని పోసికించుకొని శివాలయంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుంది మంగపేట మండలంలో ఉండబడినటువంటి భక్తులు శివరాత్రి ఉపవాసంతో ఉండబడినటువంటి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గపార్వతుల కళ్యాణం ను విజయవంతం చేయాలి ఇటి కార్యక్రమంలో కోలగట్ల నరేష్ రెడ్డి చాద మల్లయ్య కొమరగిరి సామ్రాజ్యం కొమరగిరి కేశవరావు సురేష్ కలల రాంబాబు పూజలు సాంబశివరావు దర్ర నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి మహోత్సవాలు






## స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో సేవా వైభవం

**వరంగల్ ప్రతినిధి మన దునియా ఫిబ్రవరి 24:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు యాజమాన్యం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ, "భక్తులకు సేవ చేయడం మా పుణ్యభాగ్యం. వేలాది మంది భక్తులకు అన్నదానం చేయగలగడం జన్మదిన భాగ్యంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ ప్రకటన కేవలం ఏర్పాట్ల వివరమే కాదు; సేవా దృక్పథాన్ని ప్రతిబింబించే సందేశం కూడా. మహాశివరాత్రి రోజున దాదాపు 20,000 మంది భక్తులకు మహా అన్నప్రసాదం మరియు అల్పాహారం వితరణ చేయడానికి విస్తృత ప్రణాళిక సిద్ధం చేసినట్లు ట్రస్టు వెల్లడించింది. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శనం, ప్రసాద వితరణ, తాగునీటి సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్రమబద్ధమైన నిర్వహణ ఉండేలా వాలంటీర్లను నియమించి, శ్రేణిబద్ధంగా అన్నప్రసాదం పంపిణీ చేయనున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. భక్తి అనుభూతి మధ్యలో అవ్యవస్థ కలగకూడదనే దృష్టితో సమగ్ర సన్నాహాలు చేపట్టారు.మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణాలు, రాత్రి జాగరణ, శివపార్వతుల కళ్యాణోత్సవం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ పుణ్యదినాన స్వామి వారి దర్శనం చేసుకుంటే ఆధ్యాత్మిక శాంతి, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం.ట్రస్టు చైర్మన్ రాజేష్ చేసిన వ్యాఖ్యల్లో ఒక ముఖ్యమైన భావం ప్రతిధ్వనించింది "దానం అనేది ఆచారం కాదు; అది మనసు విప్పి చేసే సేవ." అన్నదానం, వస్త్రదానం, ఆర్థిక సహాయం రూపంలో భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. అన్న దానం అత్యంత పవిత్రమైనదని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ధర్మసేవలో శ్రేష్ఠమని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం పూజా వైభవం కాదు; ఇది సామూహిక భక్తి, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తి కలయిక. ఒక ఆలయం సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రమే కాదు, సేవా కేంద్రం కూడా కావచ్చుని ఈ మహోత్సవ ఏర్పాట్లు తెలియజేస్తున్నాయి.భక్తులకు సేవ చేయడం ద్వారా సమాజానికి వెలుగు పంచగలమనే భావన ఇప్పుడు మరింత బలపడుతోంది. భక్తి మనసును శాంతింపజేస్తే, దానం సమాజాన్ని శక్తివంతం చేస్తుంది. ఈ రెండింటి సమన్వయమే మహాశివరాత్రి సందేశం. మహాశివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం చేసుకుని మహా అన్నప్రసాదం స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని ఆలయ యాజమాన్యం కోరింది. ధర్మకార్యాలలో భాగస్వాములై సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చింది.

**శివదర్శనం మనసుకు శాంతి ఇస్తుంది.**

**అన్నదానం సమాజానికి సాంత్వన ఇస్తుంది.**

**సేవాభావం జీవితంకు అర్థం ఇస్తుంది.**

ఈ మహాశివరాత్రి ప్రతి ఇంటికి శివకృప, ఐశ్వర్యం, ఆనందం చేకూరాలని ఆకాంక్షిస్తూ భక్తులను మహోత్సవాలకు ఆహ్వానించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతం...!

- రాష్ట్ర కాంగ్రెస్ సినియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం

**మన దునియా ఫిబ్రవరి 14**

**జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెర వేర్చుతమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం జువ్వాడి భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పట్టణ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కి, గతంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధికే ఓటేషరన్నారు. గత బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం కారణం కల్లబోల్లి మాటలు చెప్పి నాయకులు అధికారాన్ని అనుభవించారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి కోరుట్ల పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ఉమ్మడి జిల్లా నాయకులు రాజోజీ, నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సంగ లింగం యాదవ్,నాయకులు భూస రాజేశ్వర్, మరిపెల్లి జనార్ధన్, చేట్ పల్లి రంజిత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# ఏన్యాయవాదుల ఎన్నికలు చూడముచ్చట పచ్చి - భిచారం ..

**మన దునియా,అమరావతి: ఫిబ్రవరి 14**

సమాజానికి , రాజ్యాంగానికి ఎంతో ఆదర్శంగా నిలవాల్సిన న్యాయవాది నిన్న జరిగిన ఎన్నకల్లో అంగడి సరుకు వలే అమ్ముడు పోవటం బాదాకరం .కొంతమంది న్యాయవాదులు ఓటును అమ్ముకునేందుకు పడిన పోటి రెడ్లైట్ , సోనాగంజి , లో కొంతమంది – భిచారిణిలు సిగ్గుపడ్డారట. ఇది బాదాకరం .ఒక గజదొంగ , ఇంటి దొంగ , దారి దోపిడి నేరగాడు వెయ్యి రెట్లు బెటర్ అని నిన్న న్యాయవాదులను ప్రత్యక్షంగా చూసిన కొంతమంది సామాన్యులు గుసగుసలు బాదకారం .నిన్న బార్ కౌన్సిల్ ఎన్నికలను ప్రత్యేక్షంగా గమనించిన క్లయింట్స్ వారి వారి న్యాయవాదుల స్థితిని చూసి మన లాయర్ వాడి భవిష్యత్ నే అమ్మేసుకుంటున్నాడు . మన కేసు భవిష్యత్ ఏమిటి అని ఆలోచించుకోవటం దురదృష్ట కరం .న్యాయవాది ఓటును కొనుక్కోవాలి అనుకునే పోటీదారుదుకు సిగ్గు లేకపోయింది . అమ్ముడుపోయిన ఓటరు న్యాయవాదికి సైతం సిగ్గులేక పోయింది . ఇది బాదాకరం .ఒక పోటి న్యాయవాది కులంతో ప్రచారం చేస్తే మరో పోటి న్యాయవాది కానుకులతో ప్రచారం చేసారు . మరి కొంతమంది పోటి న్యాయవాదులు ఈ రెండింటికన్నా నోట్ల కట్టలతో ప్రచారం చేసారు . కాని అమ్ముడుపోయిన న్యాయవాది మాత్రం నోట్లకే అమ్ముడు పోయారు . ఇది బాదాకరం .ఎక్కువ న్యాయవాద ఓటర్లు పోటీపడి ఓటును , వారి వ్యక్తిత్వాన్ని, భవిష్యత్ ను అమ్మేసుకున్నారు . అన్ని ప్రలోబాలకు పోటీపడి తీసుకున్న న్యాయవాద యాచక ఓటురు ఎవరికి ఓటు వేసారో ఆ చిదంబర రహస్యం భగవంతునికే ఎరుక . ఇది బాదకారం ..కొన్ని కార్పొరేట్ న్యాయవాద సంఘాలు ప్రత్యేక భద్రతా చట్టం కోసం , వెల్ఫేర్ , భవిష్యత్ ఇతర సమస్యలపై మాట్లాడిన మాటలు అన్ని ఉత్త మాటలే కదా ! వీళ్ళా న్యాయవాద సమస్యలకు అండగా నిలుస్తారు అని విస్తుబోతున్నారు . వీడి భవిష్యత్ నే అమ్మేసుకుంటున్నాడు . ఇక నమ్మి కేసును ఇచ్చిన క్లైయింట్ పరిస్థితి ఏమిటని వాది , ప్రతివాదులు ఆత్మ విమర్శలో పడుతున్నారు . ఇది బాదాకరం .కొన్ని న్యాయవాద సముదాయాల వద్ద నిత్యం ఏదో ఒక మూలాన యాచకులు సంచరించేవారు . నిన్న జరిగిన న్యాయవాదుల ఎన్నికల సందర్భంగా అమ్ముడు పోతున్న న్యాయవాదులను గమనించి ఈ ఒక్క రోజు స్వచ్ఛందంగా యాచకత్వాన్ని ఒదులుకున్నారని విశ్వసనీయ వర్గాల భోగట్టా . ఇది బాదాకరమే ! ప్రలోబాలతో రేపు గెలిచిన న్యాయవాద పోటి దారులు ఎవరైనా చేసేది సేవ అవతుందా ! వ్యాపారం అవుతుందా ! న్యాయవాదులు విజ్ఞతతో ఈ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం వెతక గలరు. ఇది బాదాకరమా ! కాదా ! మిత్రమా ..న్యాయవాద వృత్తిని గౌరవించి , క్లయింట్స్ మనోభావాలకు నమ్మకంగా



వుంటు , ఏ ప్రలోబానికి గురి కాని ఓటును ఆర్జించిన పోటి న్యాయవాదులకు శతకోటి ధన్యవాదములు . రాజ్యాంగ విధేయులుగా కీర్తింపబడతారు అనటంలో ఏ మాత్రం సందేహం లేదు . ఇది ఆనందమయం ..

**ఇది సామాజిక స్పృహ గల ఓ న్యాయవాది ఆవేదన మాత్రమే ..**

**గమనిక**

ఈ కథనం ఓటును కొనుక్కున్న పోటి దారుల కోసం . అమ్ముడు పోయిన న్యాయవాద ఓటర్లు కోసం మాత్రమే నని భావించగలరు ..

**--మేడా శ్రీనివాస్ , MA, LLM, MA(జర్నలిజం)MA (Mjmc)..**

**అడ్వకేట్,**

**హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ..**

**మొబైల్ : 9248777222 ..**

# లక్ష్యం దిశగా సాగాలి.. మత్తుకు దూరంగా ఉండాలి

## కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ:ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మొండ్రాయిగుడెం గ్రామ పంచాయతీలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ గారు స్వయంగా యువకులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.యువత చదువుతో పాటు క్రీడల్లో, సామాజిక సేవలో ముందుండాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.నేటి యువత పెడదోవ పట్టకుండా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మొండ్రాయిగుడెం యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నిజాయితీగల జర్నలిస్టులపై దాడులు

## ప్రజాస్వామ్యానికి ప్రాణాంతక ఘంటికలు

## జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టాలు అవసరం

## చుంచు కుమార్ అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్

**మన దునియా,హైదరాబాద్:ఫిబ్రవరి 14**



నిజం కోసం నిలబడి నిబద్ధతతో పని చేసే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య ప్రాణాన్ని పీల్చే ప్రాణాంతక ఘంటికలని అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్ చుంచు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా సేకరణలో నిమగ్నమై ఉన్న పత్రికా ప్రతినిధులపై దౌర్జన్యాలు జరగడం వ్యక్తిగత విరోధం కాదు, రాజ్యాంగ హక్కులపై దాడి అని ఆయన స్పష్టం చేశారు.

**తీవ్ర ఖండన సత్యస్వరాన్ని స్తంభింపజేయలేరు**

జర్నలిస్టులపై దాడులు చేస్తే ఇక మౌనం కాదు, మేము ప్రతిస్పందనగా ముందు కొస్తామని చుంచు కుమార్ హెచ్చరించారు. చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు నిజం తెలియజేయడం జర్నలిస్టుల ధర్మమైతే, ఆ ధర్మాన్ని అడ్డుకోవడం ధర్మవ్యతిరేక చర్య అని అన్నారు.సత్యం సజీవంగా ఉండాలి, స్వరం స్వేచ్ఛగా వినిపించాలి, సమాజం సజాగ్రత్తగా ఉండాలి అనే ప్రాసతో ఆయన వ్యాఖ్యానించారు. కలం కదిలితే కుంభకోణాలు కూలిపోతాయి, కలం నిలిచితే అన్యాయం నిలుస్తుంది అని స్పష్టం చేశారు.కవి శ్రీశ్రీ భావజాలాన్ని స్మరించుతూ సత్యదీపం వెలిగితేనే సమాజం ముందుకు సాగుతుందని, ఆ దీపాన్ని ఆర్పే ప్రయత్నం చీకటిని ఆహ్వానించడమేనని అన్నారు. వేమన చెప్పినట్లు సత్యమే పరమ బలం, నీతిలేని నడవడి నశించేదేనని గుర్తుచేశారు.

**పునరావృతమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

ఇలాంటి దాడులు మళ్లీ జరిగితే తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమ బాట పట్టుతారని చుంచు కుమార్ స్పష్టం చేశారు. ఒకరిపై దాడి అంటే అందరిపై దాడిగా పరిగణిస్తామని తెలిపారు. ఐక్యతే ఆయుధం, నిజమే నినాదం, నిబద్ధతే నడత అని ఉద్యమస్ఫూర్తితో ప్రకటించారు.

**జర్నలిస్టులపై దాడి అంటే సమాజంపైనే దాడి**

స్వేచ్ఛాయుత పత్రికా రంగం లేకుండా ప్రజాస్వామ్యం సజీవంగా నిలవదని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సమాచార హక్కు ఉన్నదని, ఆ హక్కును కాపాడటం ప్రభుత్వ ధర్మమని గుర్తుచేశారు. కలాన్ని




కట్టేయడం కర్తవ్యాన్ని కట్టేయడం వంటిదని, స్వరాన్ని నొక్కేయడం స్వేచ్ఛను నొక్కేయడమేనని అన్నారు.

**స్వాతంత్ర్య సమరంలో కలం శక్తి**

భారత స్వాతంత్ర్య పోరాటంలో పత్రికల పాత్ర అపారమని చుంచు కుమార్ గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహనీయులు పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించారని తెలిపారు. స్వేచ్ఛా స్వరమే స్వాతంత్ర్యానికి మూలం, ఆలోచనల ఆవేశమే భారతదేశ స్వతంత్రానికి కీలక ఆధారమని అని అన్నారు.

**ప్రత్యేక భద్రతా చట్టాల డిమాండ్**

జర్నలిస్టులకు అన్యాయాలు అరికట్టే విధంగా ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నిరోధించే భద్రతా కవచం ఏర్పాటు చేయాలని సూచించారు. దాడులకు పాల్పడిన వారిపై వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే స్పష్టమైన విధానాలు అవసరమని తెలిపారు.జర్నలిస్టులపై పెరుగు తున్న దాడులు ప్రజాస్వామ్య ఆరోగ్యానికి ప్రతికూల సూచనలు. భయభ్రాంతుల వాతావరణం సృష్టించడం సమాజ పురోగతికి ఆటంకం. మీడియా స్వేచ్ఛ బలంగా ఉంటేనే పాలనలో పారదర్శకత, బాధ్యత, నైతికత నిలుస్తాయి. జర్నలిస్టుల భద్రత వృత్తి పరిమితి కాదు, అది సమాజ శ్రేయస్సుతో ముడిపడిన సామూహిక బాధ్యత.జర్నలిస్టులపై దాడులను వెంటనే నిలిపివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని చుంచు కుమార్ పిలుపునిచ్చారు. సత్యం నిలిస్తేనే న్యాయం నిలుస్తుంది, కలం కదిలితేనే ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకుంటుంది అని స్పష్టం చేశారు.ఈ ప్రకటన జర్నలిస్టుల ఐక్యతకు నాంది పలుకుతూ, సమాజాన్ని మేల్కొల్పే ఉద్యమ స్ఫూర్తి సందేశంగా మారింది.

# రసవత్తరం షాద్ నగర్ రాజకీయం

## షాద్ నగర్ మున్సిపల్ పై బిఆర్ఎస్ గురి

## కాంగ్రెస్ బలహీనతే టిఆర్ఎస్ బలగమా?

## కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎవరైనా టచ్ లో ఉన్నారా..?

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 14**

షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీకి దిగ్భ్రాంతికలమైన ఒక వార్త చెక్కర్లు కొడుతుంది. షాద్ నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని సవాల్ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులకు ఇప్పుడు కొత్త చెక్కు ఎదురవుతుందని కొందరు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 15 స్థానాలను సాధించగా విఆర్ఎస్ 11 స్థానాలను సాధించింది. బిజెపి ఒక సీటు ఇండిపెండెంట్ మరో సీటు సాధించారు. అయితే అతి దగ్గరలో మ్యాజిక్ ఫిగర్ దగ్గర ఆగిపోయిన కాంగ్రెస్ పార్టీలో కొన్ని బలహీనతలను టిఆర్ఎస్ పార్టీ చేజిక్కించుకునేందుకు పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బిఆర్ఎస్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి సమానంగా క్యాంపు రాజకీయం నడుపుతున్నట్టు సమాచారం. కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నట్టు బిఆర్ఎస్ పార్టీ శిబిరంలో చర్చ నడుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ వైస్ చైర్మన్ పదవి కోసం పోటాపోటీగా ఉంది ఈ నేపథ్యంలో ఈ బలహీనతను హాసరా చేసుకుని విఆర్ఎస్ పార్టీ లాభపడేందుకు ఎత్తుకడలు వేసినట్టు కొందరు చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు నిజం ఎంతవరకు అబద్ధం తెలియదు కానీ ఈ వ్యవహారంపై పట్టణంలో చర్చ కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో పదవి దక్కకపోతే మరో కొత్త నిర్ణయం తీసుకునే విధంగా ఏవైనా కుట్రలు జరుగుతున్నాయా తెలియాల్సి ఉంది. అసలు కాంగ్రెస్ శిబిరంలో ఏం జరుగుతుంది టిఆర్ఎస్ శిబిరం ఎందుకు ఏర్పాటయింది తేలాల్సి ఉంది.. ప్రస్తుతం ఈ సమాచారం రాజకీయ వర్గాల్లో కలవరం రేపుతుంది. మరింత సమాచారం త్వరలో మీ ముందుకు..




# కారుతో ఢీకొట్టి, గొంతు కోసి.. అడ్వకేట్ స్వప్న హత్య కేసులో వీడిన మిస్టరీ: సొంత అన్నే నిందితుడు!

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి14**

హైదరాబాద్: న్యాయవాది గోటికె స్వప్న హత్యకు భూవివాదమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, మృతురాలి సొంత అన్న గోటికె రాజుతో అతడికి సహకరించిన మరో ముగ్గురు సహచరులను అరెస్ట్ చేశారు.ఈ మేరకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ చేవెళ్ళ జోన్ డీసీపీ యోగేశ్ గౌతమ్ వివరాలు మీడియాకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలోని కేతిరెడ్డిపల్లిలో ఈ నెల 4న మహిళా న్యాయవాదిని పథకం ప్రకారం హత్య చేశారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో కారుతో ఢీకొట్టి తర్వాత రాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేసి ఇన్నోవా కారు, స్కూటీలో పారిపోయారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేసిన పోలీసులు నిందితుల మొబైల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన కొడవలి స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాజుతో పాటు హత్యతో సంబంధం ఉన్న ఎర్రోళ్ల సందీప్, వడ్డె వీరేశం, కావలి శివలింగంలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. న్యాయవాదుల ధర్నా మహిళా యువ న్యాయవాది హత్య




పై ఫిర్యాదు చేయడానికి వస్తే తీసుకోకుండా బైటికి వెళ్లాలని బెదిరించినట్లు ఆరోపిస్తూ న్యాయవాదుల ధర్నా చేశారు. కేసులో పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. మొయినాబాద్ ఎస్ ఐ నరసింహారావు ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.

# చిల్లకూరు మండల సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.





**ముఖ్య అతిథిలుగా హాజరైన రాజనేని శ్రీనివాసులు నాయుడు దంపతులు.**

**రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీనివాసులు నాయుడు.**

మన దునియా ఫిబ్రవరి 14చిల్లకూరు ప్రతినిధి

మండలంలోని ఏరూరు గ్రామంలో ఉన్న శివ గణేష్ క్రీడా మైదానంలో శనివారం చిల్లకూరు మండల సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...స్నేహితులంతా ఒకటిగా చేరి గత 17 సంవత్సరాలుగా మండలంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తూ, గెలుపొందిన నగదును సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ కు కావలసిన సహాయ సహకారాలను మా ట్రస్ట్ ద్వారా అందిస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ జట్ల మధ్య క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఫౌండర్ రాజనేని శిరీషమ్మ,ఆర్గనైజర్లు మధు, మోహన్,రఘు,చేవూరు నాగరాజు, హెచ్ఎం శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రజా జీవితములో నిలదొక్కుకుంటారు

**ప్రజాసేవకు అధికారమే పరమావధి కాదు.**

**ఓటమి గెలుపుకు నాంది.**

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**

మన దునియా . ఫిబ్రవరి 14. వనపర్తి జిల్లా ప్రతినిధి.

నైరాశ్యం వద్దు నిత్యం ప్రజలలో ఉండండి. నాయకులను,కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం. ఓడిన అభ్యర్థులను ఓదార్చి ధైర్యం నింపిన నిరంజనుడు. గౌరవ మాజీ మంత్రివర్యులు ప్రజాస్వామ్యంలో నాయకుల పాత్రకు స్ఫూర్తినిచారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులను ఇంటింటికి తిరిగి ఆప్యాయంగా పలకరించి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. నాయకుల కష్టాలు పంటికింద బిగపట్టుకోవాలని పదిమందిలో ప్రదర్శించరాదని, మనోధైర్యంతో ముందుకు సాగాలని హితవు పలికారు. రాజకీయాలలో మహానుభావులు ఎందరో ఓడిపోయి నిరాశ చెందకుండా ఎంతో ఎత్తుకు ఎదిగారని అన్నారు. అధికారంలో ఉన్నపుడు అందరూ ఉంటారు. ప్రతిపక్షములో నా వెంట ఉన్నవారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా అని భరోసా కల్పించారు. పార్టీని,నాయకుణ్ణి నమ్ముకున్న వాళ్లకు భవిష్యత్తు ఉంటుందని రాబోయే ప్రభుత్వం కె.సి.ఆర్ గారిది అని అందరికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి ఎన్నికలో హోరాహోరీగా పోరాడిన మీ పోరాట స్ఫూర్తి అభినందనీయం అని కొనియాడారు. గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట బోలెమోని.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్, వాకిటి.శ్రీధర్, కురుమూర్తి యాదవ్, చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.



# జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు జన సైనికుల ఆత్మీయ సమావేశం తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో

జగ్గంపేట మన దునియా కాకినాడ జిల్లా

కిర్లంపూడి ఫిబ్రవరి 14:

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామం లో జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి లో ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.జగ్గంపేటలో జనసేన పార్టీ బలంగా ఉన్నదని నాయకులు తెలిపారు. కార్యకర్తల ఐక్యత, ప్రజల మద్దతు, యువతలో పెరుగుతున్న స్పందన పార్టీకి ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఈ బలాన్ని మరింత విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.అలాగే జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మండల స్థాయి కమిటీలు మరియు గ్రామ స్థాయి కమిటీలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని జనసైనికులు ఇన్చార్జి గారిని కోరారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ స్పందిస్తూ త్వరలో నాలుగు మండలాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రతి గ్రామం నుంచి కష్టపడి పనిచేసిన కార్యకర్తలను మండల కమిటీలలోకి తీసుకుంటామని, అలాగే గ్రామ కమిటీలను కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు .నియోజకవర్గంలోని జనసైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. కార్యకర్తల అభిప్రాయాలు, స్థానిక స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, సంస్థాగత బలోపేతానికి అవసరమైన మార్పులు వంటి అంశాలను ఇంచార్జి సమగ్రంగా విన్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, పార్టీ పేరు చెప్పుకుని కోవర్టులుగా వ్యవహరిస్తున్న వారి జాబితాను పార్టీ నాయకత్వానికి అందజేసినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.ఇంకా కొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, యువత మరియు మహిళలను పార్టీలోకి



ఆహ్వానించాలని నిర్ణయించారు.ఈ సమావేశం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ ఎంపీటీసీ గోకాడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, జిల్లా కార్యదర్శి సూరంపాలెం బాలు, జిల్లా ప్రోగ్రామ్ ఇంకా ఏమిటి నెంబర్ రామకుర్తి నరసింహం, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, ఐటి కోఆర్డినేటర్ అరిణి రాజేష్ గండేపల్లి జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను, కుంచె కోటి, జగ్గంపేట మండల అధ్యక్షుడు మరిసే శ్రీరామకృష్ణ, జగంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్, గండేపల్లి మండల అధ్యక్షుడు గోన శివ, కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు సత్యం శెట్టి గణేష్,నీటి సంఘం చైర్మన్ కాకిలేటి బాబ్జి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ బోర్డ్ మెంబర్లు పిడుగు జయబాబు, మదుగుల బాబ్జి,ఎల్లపు దొరబాబు, పాబోలు స్వామి, మాదారపు వీరబాబు, ఎలుబండి శివ,దాడిచిన బుజ్జి, పల్లా ప్రసాద్, సద్గురు మూర్తి, పదిలం మురళీకృష్ణ,దోసపాటి సుబ్బారావు, గంటా తేజ, కురుమల్ల నాగేశ్వరావు,గుల్లింకాల నాని, గ్రంధి సుబ్రహ్మణ్యం,విష్ణు,గంధం శ్రీను, కుంచె రాజు, గోకేడ ప్రసాద్, పాలెం బాబీ, గోకేడ రమణ,వెంకన్నబాబు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభకాంక్షలు

**పలుస.శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**

మన దునియా . ఫిబ్రవరి 14.వనపర్తి జిల్లా ప్రతినిధి.



మహాశివరాత్రి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ, ఇది మాఘ మాస కృష్ణ పక్ష చతుర్దశి నాడు వస్తుంది. పరమశివుడు విషం మింగి లోకాన్ని రక్షించిన రాత్రిగా, శివపార్వతుల వివాహ వేడుకగా, మరియు శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన దినంగా దీనికి గొప్ప ప్రాముఖ్యత ఉంది.ఈ రోజున ఉపవాసం, జాగరణ మరియు శివనామస్మరణతో ఆధ్యాత్మిక శక్తి లభిస్తుంది.మహాశివరాత్రి రాత్రి శివుడు లింగ రూపంలో ఆవిర్భవించాడని, అదే మొదటి లింగమని పురాణాలు చెబుతున్నాయి.సముద్ర మథన సమయంలో లోక రక్షణార్థం పరమేశ్వరుడు, హాలాహలం (విషం) మింగినప్పుడు, ఆయనకు మెలకువ తెప్పించడానికి దేవతలు రాత్రంతా నిద్రపోకుండా జాగారం చేశారు. శివుడు పార్వతీదేవిని వివాహం చేసుకున్న పవిత్రమైన రాత్రిగా దీనిని భావిస్తారు. రాత్రంతా నిద్రపోకుండా శివారాధన చేయడం వల్ల శరీరంలోని శక్తులు పునరుజ్జీవితమై, ఆధ్యాత్మిక పరిణతి కలుగుతుందని, పాపాలు నశిస్తాయని నమ్మకం. ఈ రాత్రి శివుడు సృష్టి, స్థితి, లయకారుడిగా తన విశ్వ నృత్యాన్ని (తాండవం) ప్రదర్శిస్తాడని ప్రతీతి. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే శక్తిగా శివుడు భావించబడతాడు. మహాశివరాత్రి నాడు ఉపవాసం ఉండి బిల్వపత్రాలతో శివునికి రుద్రాభిషేకం చేయడం అత్యంత శ్రేయస్కరం. మహాశివరాత్రి సందర్భంగా హిందూ భాంధువులకందరికి శుభాకాంక్షలు.పలుస.శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా.

# నేడు మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు

**అశ్వినీ.రాధా వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు**

మన దునియా . ఫిబ్రవరి 14. ఘనపూర్. వనపర్తి జిల్లా ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర ప్రజలు భక్తిశ్రద్ధలతో, తెలుగింటి ఆడపడుచులు జరుపుకుంటున్న పండుగ మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర, జిల్లా, ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాని వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని.రాధ తెలిపారు. ఈ సందర్భంగా అశ్విని.రాధా మాట్లాడుతూ,తెలంగాణ మహా శివరాత్రి హిందువులకు చాలా ముఖ్యమైన పండుగ. శివుని ఆరాధన చేసే వారిని శివ భక్తులు లేదా శైవులు అంటారు. ఈరోజు అంతా ఉపవాసం చేసి రాత్రంతా జాగారం చేసి ఓం నమశ్శివాయ అంటూ శివుని ప్రార్థిస్తూ ఉన్నట్లయితే మానవుడు చేసినటువంటి పాపాలు తొలిగి, శివసాన్నిత్యం పొందుతారని పురాణాలు తెలుపుతున్నాయని అన్నారు. బోళా శంకరుడైన శివుడిని ఈ పండుగ రోజు కొలిచి, కోరికలను కొరితే తప్పకుండా తీరుస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మనసుకు శాంతి కుటుంబ సౌఖ్యం, పాప విమోచనం, ఆధ్యాత్మిక పురోగతి, శివుని ఆరాధించడం వలన వస్తాయని తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రమునందు వెలిసిన మహా శివుడిని దర్శించుకోవాలని లక్షలాదిమంది భక్తులు శివ మాలధారణ చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పండుగలు జరుపుకున్న మనుషులకు శాంతి, అహింస, ప్రేమ, ఇతరుల పైన ప్రదర్శించి జాలి, దయా కరుణ, మొదలైన సద్గుణాలు అలవాడతాయి. రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని, శివయ్య దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి తో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని మరొకసారి నేడు మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అశ్విని.రాధ ఒక ప్రకటనలో తెలిపారు. మరొకసారి నేడు మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని.రాధా ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**సూగురు. వరప్రసాద్ రావు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి జిల్లా**

మన దునియా . ఫిబ్రవరి 14. పెద్దమందడి.

వనపర్తి జిల్లా ప్రతినిధి.

రాష్ట్ర ప్రజలు సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలి.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నేడు మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు సూగురు. వరప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మహాశివరాత్రి హిందువులకు చాలా ముఖ్యమైన పండుగ. శివుని ఆరాధన చేసే వారిని శివ భక్తులు, లేదా శైవులు అంటారు. శివ భక్తులు ఎంతో ఉత్సాహంతో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ. ఈరోజే మహాశివుడు , పార్వతి దేవిని వివాహమాడిన రోజు. ఈరోజే శివుడు లింగ రూపంలో దర్శనమిచ్చాడు అని చెప్పి పురాణాలు తెలియజేస్తున్నాయి. ఈరోజు అంతా ఉపవాసం చేసి , రాత్రంతా జాగారం చేసి, ఓం నమశ్శివాయ అంటూ శివుని ప్రార్థిస్తూ ఉన్నట్లయితే మానవుడు చేసినటువంటి పాపాలు తొలగి శివసాన్నిత్యం పొందుతారని పురాణాలు తెలుపుతున్నాయి. ఈరోజు శివునికి ఇష్టమైన బిల్వపత్రాలతో లింగారాధన చేసి భక్తులు పునీతులవుతారు. లింగ రూపంలో ఉన్నటువంటి శివునికి పాలు, తేనె, నీరు, కొబ్బరినీరు, బెల్లం, గంగాజలం మొదలగు వాటితో అభిషేకం చేస్తారు. భక్తులు శివాలయమునకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. భోళా శంకరుడైన శివుడిని ఈ పండుగ రోజు కొలిచి కోరికలను కోరితే తప్పకుండా తీరుస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మనసుకు శాంతి, కుటుంబ సౌఖ్యం, పాప విమోచనం, ఆధ్యాత్మిక పురోగతి శివుని ఆరాధించడం వలన వస్తాయి. ఈ పండుగ రోజు శివపురాణం వినడం, భజనలు చేయడం, ఓం నమశ్శివాయ అంటూ జపించడం వంటివి చేయడం జరుగు తుంది. శివాలయాలను అందంగా పుష్పా లతో, విద్యుత్ దీప కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. శ్రీశైలం మహా క్షేత్రమునందు వెలసిన మహా శివుడిని దర్శించుకోవాలని లక్షలాదిమంది భక్తులు, శివ మాలాధారణ చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పండుగలు జరుపుకున్న మనుషులకు శాంతి, అహింస, ప్రేమ, ఇతరుల పైన ప్రదర్శించి జాలి, దయ, కరుణ మొదలైన సద్గుణాలు అలవాడతాయి. ఆ మహాశివుని ఆరాధించి ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలి అంటూ సూగూరు వరప్రసాద్ రావు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్, వనపర్తి జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.





# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷–లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ




ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్ట్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com